# Report

# on

# Awareness Program on Cyber Crime



# Awareness Program on Cyber Crime

**2nd August 2025**

The Department of Computer Science, in collaboration with EENADU, successfully organized awareness program on "Cyber Crime" on 02nd August 2025 at Dr. V. S. Krishna Government Degree College.

## Objective:

To educate students about various types of cybercrimes, legal implications, preventive measures, and safe practices in the digital space, thereby enhancing cyber security awareness among the youth.

## Resource Persons:

- **Dr. I. Viajya Babu**, Principal, Dr. V. S. Krishna Government Degree College
- **Sri J. Murali**, Circle Inspector (CI), MVP Colony
- **Sri Sk. Khader Basha**, Sub Inspector (SI), MVP Colony
- **Dr. A. Siva Prasad**, Head of Computer Science Department

## Brief Report of the Program:

The Department of Computer Science, in collaboration with EENADU, organized an "Awareness Program on Cyber Crime" on 2nd August 2025 at G11 hall. The program aimed to sensitize students about the increasing threats of cyber crime, methods of online fraud, phishing, identity theft, and preventive-strategies.

The session was addressed by The Principal, **Dr. I. Viajya Babu**, in his address, emphasized the importance of digital literacy and cyber ethics. **Sri J. Murali**, CI, and **Sri Sk. Khader Basha**, SI, who shared real-life case studies and provided guidance on how to stay safe online. **Dr. A. Siva Prasad**, HoD, spoke about the role of educational institutions in promoting responsible internet usage.

Over 120 students and faculty members actively participated in the event, interacting with the speakers during the Q&A session.

**Outcomes of the Program:**

- Increased awareness about cyber-crimes and their consequences.
- Students learned preventive measures to avoid falling victim to cyber fraud.
- Enhanced understanding of legal provisions related to cyber-crime.

## Photographs:




అవగాహన
సదస్సు
POCO M4 PRO
02/08/2025 11:51


DR. V. S. KRISHNA GOVERNMENT DEGREE COLLEGE (A)
AWARENESS PROGRAM ON CYBER CRIME IN COLLABORATION
WITH
అవగాహన
సదస్సు
POCO M4 PRO
02/08/2025 12:10

**News Paper clipping in Eenadu on 3rd August 2025.**

ఈనాడు
epaper.eenadu.net

ోభారాణి, ఈశ్వరమ్మ, ఇందిర పాల్గొన్నారు.

# చైతన్యంతో సైబర్ మోసాలకు అడ్డుకట్ట..!

**ఎంవీపీ స్టేషన్ శాంతిభద్రతల సీఐ మురళీ ❑ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వీఎస్‌కృష్ణా కళాశాలలో అవగాహన సదస్సు**



సదస్సుకు హాజరైన విద్యార్థులు



మాట్లాడుతున్న సీఐ జె.మురళీ, చిత్రంలో ఎస్సై ఎస్.కె. ఖాదర్‌బాషా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు

ఈనాడు ఉతోడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సైబర్ మోసాలు ఏటికేడు పెరుగుతున్న దృష్ట్యా యువత అప్రమత్తంగా ఉండాలని ఎంవీపీ పోలీస్‌స్టేషన్ శాంతిభద్రతల సీఐ జె.మురళీ సూచించారు. శనివారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలు- మాదక ద్రవ్యాలు- నష్టాలు' అంశంపై డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ కొంతమంది అత్యాశతో సైబర్ నేరగాళ్ల మాయలోపడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఇందులో ఉన్నత విద్యావంతులు కూడా ఉన్నారన్నారు. వ్యక్తిగత వివరాలు సైతం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళుతున్నాయన్నారు. ఫలితంగా బాధితుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. నగరంలో సైబర్‌నేరాల కేసులు సుమారు వెయ్యి వరకు పెండింగ్‌లో ఉండటం గమనార్హమన్నారు. ఎవరైనా ఫోన్ చేసి ఉద్యోగం వచ్చిందని, పథకాలు వచ్చాయని, బ్యాంకు ఖాతాలు, ఓటీపీలు చెప్పాలని కోరితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. ముఖ్యంగా యువతులు అపరిచితులతో ఫోన్‌లో మాట్లాడవద్దన్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, వాట్సప్‌లలో వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులకు స్పందించవద్దని సూచించారు.

★ సైబర్ మోసాల బారిన పడితే 112, 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని, విద్యార్థినులు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

★ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మధ్యమాలను విజ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ పి.జయ, ఎన్ఎస్ఎస్ జోనల్ ప్రోగ్రాం అధికారి పోలా ఉమామహేశ్వరరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.రవిబాబు, అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.రాజేశ్వరరావు, కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



**మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం:** పలువురు యువత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా లోన్ యాప్‌ల ద్వారా రుణం తీసుకుని తిరిగి చెల్లించలేక ప్రాణాలు తీసుకునే పరిస్థితికి చేరుకుంటున్నారు. గంజాయి కేసులో దొరికితే ఆరునెలల వరకు జైలు శిక్ష పడుతుంది. విద్యార్థినులు అపరిచితులకు ఎట్టి పరిస్థితుల్లో ఫొటోలు పంపొద్దు. వాటిని మార్ఫింగ్ చేసి వేధింపులకు గురి చేసే అవకాశం ఉంది.

– ఖాదర్‌బాషా, ఎంవీపీ స్టేషన్ శాంతిభద్రతల ఎస్సై



**సైబర్ నేరాలపై అవగాహన పెరిగింది..:** 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం బాగుంది. ఏయే నేరాలకు ఎలాంటి శిక్షలు పడతాయో ఎంవీపీ పోలీసులు చక్కగా వివరించారు. ఈ సదస్సుతో సైబర్ మోసాలపై అవగాహన పెరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలి. – మహ్మద్ ఫయాజ్‌రాజ్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం.



**చాలా ఉపయోగం:** మహిళలపై లైంగిక దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి. శక్తి యాప్ మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. విద్యాలయాల్లో ఇటువంటి సదస్సులు నిర్వహించడం యువతకు చాలా ఉపయోగం. లోన్‌యాప్‌లతో నష్టాలు, సామాజిక మాధ్యమాల్లో జరిగే మోసాలపై చక్కగా వివరించారు. – జి.సాయిదివ్య, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం.

Date : 03/08/2025 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 08